రాగం: సురటి

తాళం: ఆది

ఎత్తరె ఆరతులీపెకింతులాల
హత్తెను శ్రీవేంకటేశుకలమేలుమంగకు

1. హరి వురముపైసొమ్ము అరతగట్టిన తాళి
సరిలేని దేవుని సంసారఫలము
సిరులకు బుట్టినిల్లు సింగారములవిత్తు
మెరుగుబోడి యలమేలుమంగ

2. శ్రీవేంకటేశుని దేవి చిత్తజు గన్నతల్లి
ఈ విభుని కౌగిటిలో యేచినకళ
బూవపు పెండ్లిమేలు పొందిన నిధానము
ఆవల నీవల నీపె యలమేలుమంగ